అందరూ ఐకమత్యంతో మెలగాలి

- ఎస్పీ రావుల గిరిధర్

పాన్‌గల్, ఫిబ్రవరి 24 : గ్రామస్తులందరూ ఐకమత్యంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. మండలంలోని దవా జీ పల్లి ఆంజనేయస్వామి ఆలయంలో గ్రామానికి చెందిన నాగేశ్వర్‌రావు నూతనంగా ఏర్పాటు చేసిన శివపార్వతుల విగ్రహాలను సోమవారం ఎస్పీ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసులు, విగ్రహదాత నాగేశ్వర్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీస్ ప్రజావాణికి 5 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 24 : వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 5 ఫిర్యాదులు అందాయని ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ప్రజావాణి కి భూమి ఫిర్యాదులు 1, పరస్పర గొడవలు 2, ఇతర ఫిర్యాదులు 2 వచ్చాయని ఎస్పీ చెప్పారు.

హిందువాహిని నేతలకు అభినందన

ఛత్రపతి శివాజీ జయంతి శోభాయాత్ర సందర్భంగా ఎటువంటి శబ్ద కాలుష్యం లేకుండా డీజేలు వినియోగించకుండా సాంస్కృతిక కార్యక్రమాలతో శోభాయాత్రను ఘనంగా నిర్వ హించడంపై సోమవారం ఎస్పీ రావుల తన కార్యాలయంలో జిల్లా హిందువాహిని నేతలను అభినందించారు. అనంతరం ఎస్పీ రావుల గిరిధర్‌ను యువకులు అరుణ్, నంద, మల్లికార్జున్, అఖిల్, దివాకర్ తదితరులు శాలువాతో సన్మానించారు.

ఫ్రీ బిర్యాని-ఫ్రీ ఎగ్స్ మేళాకు భారీస్పందన

ఫ్రీ బిర్యాని మేళాకు హాజరైన జనం

ఎర్రవల్లి చౌరస్తా, ఫిబ్రవరి 24: మండలంలోని మాలిక్ చికెన్ సెంటర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ఫ్రీ బిర్యాని-ఫ్రీ ఎగ్స్ మేళాకు భారీస్పందన లభించింది. కార్యక్రమంలో భాగంగా ఫ్రీ బిర్యాని, చికెన్ లెగ్ పీసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ చికెన్, గుడ్ల వినియోగించడంపై ఎలాంటి అపోహాలు వద్దని అవగాహన కల్పించారు. ఈ మేళాకు ప్రజల నుంచి భారీ స్పందన రావడంతో చికెన్‌సెంటర్ యజమాని ఆనందం వ్యక్తపరిచారు.

జాతీయ స్థాయిలో తప్పెట్లమొర్సు విద్యార్థుల ప్రతిభ

జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులు

గట్టు, ఫిబ్రవరి 24 : జాతీయ స్థాయిలో తప్పెట్లమొర్సు విద్యార్థులు ప్రతిభ కనబరచారు. ఈ విద్యాలోక ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాంకేతిక వినియోగంపై జాతీయ స్థాయిలో బెంగు ళూరులో నిర్వహించిన బ్రెయినాక్ చాలెంజ్ పోటీల్లో జోగుళాంబ గ ద్వాల జిల్లా గట్టు మండలంలోని తప్పెట్లమొర్సు ఉన్నత పాఠశాల విద్యార్థులు షర్మిల, ఇందు ద్వితీయ బహుమతిని అందుకున్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి వ్యవసాయాన్ని మరింత సమర్థవంతంగా లాభదాయకంగా మార్చే విధానాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను హెచ్ఎం ఆగస్టిన్, భవి ష్య భారత్ రాష్ట్ర ఇన్‌చార్జి వినయ్, ఈవిద్యాలోక రాష్ట్ర ఇన్‌చార్జిలు రమ్యప్రియ, సుచిత్రలు అభినందించారు.

నేటి నుంచి మహా శివరాత్రి ఉత్సవాలు

అలంపూర్, ఫిబ్రవరి 24 : అలంపూరు క్షేత్రంలో మంగళవారం నుంచి ఐదురోజులపాటు మహా శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నట్లు జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ పాలక మండలి కమిటీ చైర్మన్ కొంకల నాగేశ్వర్‌రెడ్డి, ఆలయ ఈవో పురేందర్‌కుమార్ తెలిపారు. గురువారం తెల్లవారు జామున ఆది దంపతుల కల్యా ణోత్సవం ఉంటుందని తెలిపారు.

ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శన

మహాశివరాత్రిని పురస్కరించుకుని ఉచిత నాటక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గ రంగ స్థల కళాకారుల సంఘం అధ్యక్షుడు కంచుపాడు రామానందరెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. 26న నాటక ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి హాజరవుతారని వారు పేర్కొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 24 : జిల్లాలో బాల్య వివాహాలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభమై 10ఏండ్లు పూర్తయిన సందర్భంగా మహిళా సాధికారతపై సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు పూర్తిగా అరికట్టడం, అమ్మాయిలకు రక్తహీనత నుంచి విముక్తి కల్పించడం, మంచి విద్యను అందించడం చేయాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగు తున్నట్లు తెలిస్తే వెంటనే 1098 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్‌చేసి సమా చారం ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహాలు చేసే తల్లిదండ్రులతోపాటు పెండ్లికి సహకరించే వారిపై, పెండ్లి చేసే అర్చకుడు లేదా ఖాజీ, పాస్టర్‌లపై కేసులు నమోదు చేసి అవసరమైతే బైండోవర్ చేస్తామని హెచ్చరించారు. వనపర్తి జిల్లాలో ప్రతివెయ్యి మంది పురుషులకు కేవలం 888మంది మహిళలు మాత్రమే ఉన్నారని ఈ అంతర్యాన్ని క్రమంగా తగ్గించే ప్రయత్నం చేయాలని లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులను ఆదేశించారు. అమ్మాయిలు చదువులు, పెండ్లి కోసం కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన తెచ్చిందని కలెక్టర్ సూచించారు. ఈ పథకం ద్వారా ప్రతి అమ్మాయి పేరున తల్లిదండ్రులు ప్రతి నెలా కొంత మొత్తం జమ చేస్తే అమ్మాయి యుక్త వయస్సు వచ్చేనాటికి ప్రతి ఏడాదికి 8.6వడ్డీతో కలిపి ఇస్తారని ఇది చాలా పెద్దమొత్తం వస్తుందని చెప్పారు. అనంతరం బేటి బచా వో-బేటి పడావో ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమా శేంలో అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డీఎస్పీ ఉమా మహేశ్వరరావు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, డీసీ హెచ్ఓ రాంబాబు, జిల్లా అధికారులు ఉన్నారు.

సమర్థవంతంగా విధులు నిర్వహణ

వనపర్తి జిల్లాలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ స్థానిక సంస్థల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారని కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రశంసించారు. డిసెంబర్ 16, 2023 నుం చి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్‌గా బాధ్యతలు నిర్వర్తించిన సంచిత్ గంగ్వార్ ఈనెల 21వ తేదీన అదనపు కలెక్టర్‌గా నారాయపేట జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సోమవారం వనపర్తి కలెక్టరేట్‌లో సంచిత్ గంగ్వార్‌కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో , స్థానిక సంస్థల నిర్వహణలో చాలా బాగా పనిచేశారని కలెక్టర్ కొనియాడారు. కలెక్టర్ , రెవెన్యూ, జిల్లా అధికారులు, మండల అధికారుల తరపున సంచిత్ గంగ్వార్‌కు శాలువాలు, పూలమొక్కలతో ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్తున్న సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ పోస్టింగ్ తీసుకున్నాక మొదటగా వనపర్తి జిల్లాలో విధులు నిర్వర్తించానని, చాలా విషయాలు నేర్చుకున్నానన్నారు. అధికారులందరూ బాగా సహకరించడం వల్ల సమర్థవంతంగా పనిచేశానని పేర్కొన్నారు.

ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 66 దరఖాస్తులు వచ్చాయని వీటికి సత్వరమే పరిష్కారం చూపేలా సంబంధిత జిల్లా శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీ క్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసు కోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మార్చి 5 నుంచి 20వతేదీ వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనుండగా మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పరీ క్షలు నిర్వ హించనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ ద్వారా పరీ క్షలు జరిగే సమయంలో 144సెక్షన్ అమలు చేయడం, జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచడం, ప్రశ్నాపత్రాలు తరలింపు, ఫ్లయింగ్ స్క్వాడ్‌కు ఎస్కార్ట్ ఇవ్వడం వంటి చర్యలు పకడ్బందీగా తీసు కోహాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలను శుభ్రంగా ఉంచటం, తాగునీటి సౌకర్యం కల్పించాలని మున్సిపాలిటీ, పంచాయ తీరాజ్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా బస్సులను సకాలంలో నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూసు కోహాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఇంటర్ పరీక్షలు మార్చి 5నుంచి ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహిస్తారని, జిల్లాలో మొత్తం 12,150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు, ఇందులో ఫస్టియర్ విద్యార్థులు 6,457 మంది ఉండగా సెకండియర్‌లో 5,693 మంది విద్యార్థులు ఉన్నారని కలెక్టర్ చెప్పారు. జిల్లావ్యాప్తంగా 25 పరీక్షా కేంద్రాలను ఏ ర్పాటు చేశామన్నారు. అదేవిధంగా మార్చి 21నుంచి జరిగే పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు జరుగనున్నాయని, జిల్లాలో మొత్తం 6,887మంది విద్యార్థులు పరీ క్షలు రాయనున్నారని చెప్పారు. అందులో 6,853మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్ష రాయనున్నారని చెప్పారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 36 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంక టేశ్వర్లు, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇంటర్ నోడల్ అధికారి అంజయ్య, డీఎస్పీ ఉమామ హేశ్వర రావు, అధికారులు ఉన్నారు.

బదిలీపై వెళ్లిన సంచిత్ గంగ్వార్‌ను సన్మానిస్తున్న కలెక్టర్, అధికారులు

సమస్యలు పరిష్కరించాలి

జిల్లా కేంద్రంతోపాటు ఆయా మండలాల్లో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయా కాలనీల ప్రజలు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మర్రికుంట నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి లబ్ధిదారులు ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్రూం కాలనీ నాయకులు మండ్ల రాజు, గోపాలకృష్ణ, సాయిలీల, సుజాత, సింగోటి , వజ్రాల రమేశ్, రఘుచారి, రాము, తోట బాలరాజులు మాట్లాడుతూ అప్పాయిపల్లి, పీర్లగుట్ట, రాజ వీధి, పెద్ద గుణేం, చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మంచినీటి సమస్య, వీధి దీపాలు, సీసీ రోడ్లు, సెప్టిక్ ట్యాంకులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీర్లగుట్ట కాలనీలో ప్రహరీ నిర్మించాలని, అప్పాయిపల్లి కాలనీ రోడ్డులో వీధిలైట్లు లేక రాత్రి సమయంలో ప్రజలు చీకట్లో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాజ వీధి, చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో సెప్టిక్ ట్యాంకులు లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, వెంటనే సెప్టిక్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని కోరారు. మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని సమస్య పరి ష్కారానికి తక్షణమే నాలుగు బోర్లు వేయాలని వారు కోరారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే మేఘారెడ్డిలను కాలనీవాసులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన కలెక్టర్, ఎమ్మెల్యే త్వరలో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు జమీర్, నిరంజన్, సురేంద్రబాబు, రవికుమారాచారి, వినోద్, చందు, సిద్ధ య్య, నరేందర్, రమేశ్, భూదేవి, రాములమ్మ, పెద్ద ఖాజా, నూర్ సమద్, నంబి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోష్

ప్రజావాణి ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ సంతోష్

గద్వాల, ఫిబ్రవరి 24 : ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి వివిధ సమస్యలతో కూడిన 22ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇస్తూ వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

జిల్లాలో ఈనెల 24 నుంచి 28వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించి బ్యాంక్ లావాదేవీలపై మహి ళలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. తన కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహి ళలకు పొదుపు, బ్యాంకుల్లో ఖాతా తెరవడం, బ్యాంకుల ద్వారా రుణాలు పొందడం తదితర 65అంశాలపై వారం రోజుల పాటు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో బ్యాంకర్లు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఎల్‌డీఎం అయ్యపురెడ్డి పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

జిల్లాలో అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసు కోహాలని కోరుతు బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ఆగడాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయన్నారు. పాఠశాలలో సరైనా వసతులు లేకున్నా, అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తూ విద్యార్థుల నుంచి వేలకు వేలు ఫీజులు వసూళ్లు చేస్తున్నారన్నారు. త్వరలో పదిపరీ క్షలు జరుగుతున్నందున 10వ తరగతి విద్యార్థులకు మొత్తం ఫీజు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని భయభ్రాం తులకు గురి చేస్తున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లు, ఆటస్థలాలు లేవని చాలా పాఠశాలల్లో ఫైర్ సేఫ్టీ లేవని ఇటువంటి పాఠశాలలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫీజుల విషయంలో విద్యార్థులను వేధిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసు కోహాలని కలెక్టర్‌ను కోరారు.

అన్ని సేవలకు ఆధార్‌కార్డు కీలకమైంది

ఆధార్ కార్డు అన్ని సేవలకు కీలకమైనదిగా మారిందని ప్రతిఒక్కరూ ఆధార్ కార్డు కలిగి ఉండి, తమ వివరాలను బయోమెట్రిక్ ద్వారా నవీకరించుకోవాలని కలెక్టర్ సంతోష్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వ హించారు. హైదరబాద్ నుంచి వీసీ ద్వారా యూఐడీఏఐ డిప్యూటీ డైరెక్టర్ చైతన్యరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పౌరసేవలు పొందాలంటే ఆధార్ తప్పనిసరి అన్నారు. ఆధార్ ఆధారంగా కొనసాగుతున్న సేవలు భవి ష్య త్తో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్డు వివరాలు పునరుద్ధరించుకో వాలన్నారు. పుట్టిన శిశువు మొదలుకొని ఐదేళ్లలోపు చిన్నారులందరికి తప్పనిసరిగా తల్లిదండ్రులు ఆధార్ నమోదు చేయించేలా చర్యలు తీసు కోహాలని సూచించారు. 5నుంచి 15 ఏండ్ల లోపు గల ప్రతిఒక్కరూ తప్పని సరిగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించాలని చెప్పారు. జనన ధ్రువీకరణ ప త్రాల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని మున్సిపల్ కమి షనర్లు, ఆర్డీ వోలకు ఆదేశించారు. విద్యార్థుల ఆపార్డ్ కార్డుకోసం నమోదు చేసుకునే ముందు వారి ఆధార్ వివరాలు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. పాఠశాలల్లోని విద్యార్థులందరి ఆధార్ బయోమెట్రిక్‌ను అప్‌డేట్ చేసేందుకు తక్షణ చర్యలు తీసు కోహాలని ఆదేశించారు. తద్వార భవి ష్య త్తో జేఈఈ, నీట్ వంటి పరీక్షలు రాసే సమయం లో వి ద్యార్థులకు ఇబ్బందులు తలెత్తవని సూచించారు. ఆధా ర్ అప్‌డేట్ కోసం మెగా క్యాంపులు నిర్వహించాలన్నారు. ఈ నవీకరణ ప్రక్రియకు సంబంధించి ఆధార్‌సేవా కేంద్రాలకు తగిన చర్యలు తీసు కోహాలని ఈ-జిల్లా మేనేజర్‌కు ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, ప్రాజెక్టు మేనేజర్ నరేశ్, ఈడీఎం శివ, వైద్యాధికారి సిద్ధప్ప, అధికారులు అయ్యపురెడ్డి, సునంద, మున్సిపల్ కమి షనర్లు , మీసేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, మా క్లయింట్లు తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల్ జిల్లా, ఎర్రవల్లి మండలం, పుట్టందొడ్డి గ్రామం వద్ద గల సర్వే నెం. 209/Aలో ఎక. 00-13 గుంటలు, సర్వే నెం. 209/Bలో ఎక. 00-12 గుంటలు, సర్వే నెం. 209/Cలో ఎక. 00-12 గుంటలు, సర్వే నెం. 209/Dలో ఎక. 00-12 గుంటలు, సర్వే నెం. 209/Eలో ఎక. 00-12 గుంటలు, సర్వే నెం. 210/A1/1/1లో ఎక. 06-28 గుంటలు మరియు సర్వే నెం. 210/A1/2లో ఎక. 03-00 గుంటల విస్తీర్ణపు భూమిని **(1) శ్రీ జి.వెంకట్రాములు,** తండ్రి: శ్రీ జి.నర్సన్న, నివాసం: ఇం.నెం. 9-61, వీరాపురం గ్రామం, గద్వాల్ మండలం, జోగులాంబ గద్వాల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, **(2) శ్రీ యు.ఈశ్వర్‌రెడ్డి,** తండ్రి: శ్రీ యు.ధర్మారెడ్డి, నివాసం: ఫ్లాట్ నెం. 51/బి, వెంకటరమణ కాలనీ, గద్వాల్ టౌన్, జోగులాంబ గద్వాల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం వారి నుండి కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు.

ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు అమ్మకం, మార్పిడి, తనఖా, గిఫ్ట్, ట్రస్ట్, డెవలప్‌మెంట్ హక్కులు, వారసత్వం, వీలునామా, స్వాధీనత, లీజు, లైసెన్స్, కౌలు, దావా మధ్యస్థితి, లీన్, చార్జ్, నిర్వహణ, అనుభోగ హక్కులు లేదా అమ్మకం ఒప్పందం లేదా పవర్ ఆఫ్ అటార్నీ క్రింద లేదా ఇతరత్రా ద్వారా సదరు భూమికి సంబంధించి ఏదేని హక్కు, ప్రయోజనం, క్లెయిమ్ లేదా డిమాండ్ కలిగి ఉన్నచో నేటి నుండి 10 (పది) రోజులలోగా దిగువ తెలిపిన చిరునామాలో దిగువ సంతకందారుకు డాక్యుమెంటరీ రుజువుతో వ్రాతపూర్వకంగా తెలియజేయవలెను. లేనిచో, సదరు క్లెయిమ్, డిమాండ్, హక్కు లేదా ప్రయోజనంకు ఏలాంటి రిఫరెన్స్ లేకుండా సేల్‌డీడ్ అమలు చేయబడును మరియు అన్ని ప్రయోజనాలు ఉద్దేశపూర్వకంగా వదులుకున్నట్లుగా భావించబడును.

బి.సతీష్ కుమార్, అడ్వకేట్
కార్యాలయం: ఫ్లాట్ నెం. 402, 4వ అంతస్తు,
MSM వెంకటసాయి రెసిడెన్సీ, కొండాపూర్,
హైదరాబాద్-500 084, **సెల్: 9573006151.**

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, మా క్లయింట్లు తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల్ జిల్లా, ఇటిక్యాల మండలం, మునగాల గ్రామం వద్ద గల సర్వే నెం. 138/1లో ఎక. 00-38 గుంటలు, సర్వే నెం. 138/Cలో ఎక. 02-16 గుంటలు, సర్వే నెం. 138/C3/1/1లో ఎక. 02-04 గుంటలు, సర్వే నెం. 138/C3/1/2లో ఎక. 01-07 గుంటలు, సర్వే నెం. 138/D3లో ఎక. 00-15 గుంటలు, సర్వే నెం. 138/D4లో ఎక. 00-33 గుంటలు మరియు సర్వే నెం. 138/D5/2లో ఎక. 00-12 గుంటలు గల ఎక. 08-05 గుంటల విస్తీర్ణపు మొత్తం భూమిని **(1) శ్రీ జి.వెంకట్రాములు,** తండ్రి: శ్రీ జి.నర్సన్న, నివాసం: ఇం.నెం. 9-61, వీరాపురం గ్రామం, గద్వాల్ మండలం, జోగులాంబ గద్వాల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, **(2) శ్రీ యు.ఈశ్వర్‌రెడ్డి,** తండ్రి: శ్రీ యు.ధర్మారెడ్డి, నివాసం: ఫ్లాట్ నెం. 51/బి, వెంకటరమణ కాలనీ, గద్వాల్ టౌన్, జోగులాంబ గద్వాల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు **(3) ఆర్.ఆర్.సురేందర్ బాబు,** తండ్రి: నరసింహయ్య శెట్టి, నివాసం: 7-10-64, 65, లింగంబాగ్ కాలనీ, గద్వాల్, జోగులాంబ గద్వాల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం వారి నుండి కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు.

ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు అమ్మకం, మార్పిడి, తనఖా, గిఫ్ట్, ట్రస్ట్, డెవలప్‌మెంట్ హక్కులు, వారసత్వం, వీలునామా, స్వాధీనత, లీజు, లైసెన్స్, కౌలు, దావా మధ్యస్థితి, లీన్, చార్జ్, నిర్వహణ, అనుభోగ హక్కులు లేదా అమ్మకం ఒప్పందం లేదా పవర్ ఆఫ్ అటార్నీ క్రింద లేదా ఇతరత్రా ద్వారా సదరు భూమికి సంబంధించి ఏదేని హక్కు, ప్రయోజనం, క్లెయిమ్ లేదా డిమాండ్ కలిగి ఉన్నచో నేటి నుండి 10 (పది) రోజులలోగా దిగువ తెలిపిన చిరునామాలో దిగువ సంతకందారుకు డాక్యుమెంటరీ రుజువుతో వ్రాతపూర్వకంగా తెలియజేయవలెను. లేనిచో, సదరు క్లెయిమ్, డిమాండ్, హక్కు లేదా ప్రయోజనంకు ఏలాంటి రిఫరెన్స్ లేకుండా సేల్‌డీడ్ అమలు చేయబడును మరియు అన్ని ప్రయోజనాలు ఉద్దేశపూర్వకంగా వదులుకున్నట్లుగా భావించబడును.

బి.సతీష్ కుమార్, అడ్వకేట్
కార్యాలయం: ఫ్లాట్ నెం. 402, 4వ అంతస్తు,
MSM వెంకటసాయి రెసిడెన్సీ, కొండాపూర్,
హైదరాబాద్-500 084, **సెల్: 9573006151.**

ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 24: విద్యార్థుల చదువులకు ఆటంకం కల్పిస్తున్న రాజా వీటు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వ హించిన ప్రజావా ణిలో ఫిర్యాదు చేసినట్లు బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శివనాయక్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి మండలం రాజాపేటలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లోనే విద్యార్థులతో మరుగుదొడ్లు శుభ్రం చేయిస్తూ, స్కావెంజర్లను తన సొంత పనికోసం ప్రిన్సిపాల్ తిరుపతయ్యగౌడ్ వినియోగించుకుంటున్నారన్నారు. విద్యార్థుల చదువులకు ఆటంకం కల్పిస్తున్న ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసు కోహాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారంగా భోజనం అందించకుండా నీళ్ల చారు పోస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ఆరోగ్యం బాగోలేకపోతే విద్యార్థులను దవాఖానకు ఆటోలో తీసుకుపోవడానికి కూడా విద్యార్థుల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, విద్యార్థులు డబ్బులు ఇవ్వకపోతే దవాఖానకు తీసుకెళ్లకుండా ఇష్టారీతిగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు ఆయన చెప్పారు. ఫిర్యాదు అందజేసిన వారిలో బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య నేతలు మహేశ్‌నాయక్, మోహన్‌నాయక్, చింటూనాయక్, కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.